# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12




# నా దత్తతలోనే నల్లగొండ

**నల్లగొండలో నా డ్యూటీ ఇంకా ఐపోలే..**

- ఊహించనంత అభివృద్ధి చేసి చూపే బాధ్యత నాది
- జనం మనిషి భూపాల్‌రెడ్డిని కాపాడుకోవాలి
- డబ్బు అహంకారంతో కోమటిరెడ్డి ప్రగల్భాలు
- ఆయన మాటలు నమ్మి ఆగం కావద్దు
- ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు కట్టిస్తాం
- ఆటోవాలాలకు పర్మిట్, ఫిట్‌నెస్ చార్జీల రద్దు
- నల్లగొండ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- 20 ఏండ్లు గోస పడ్డ నల్లగొండ సీఎం కేసీఆర్ చల్లని చూపుతో బాగుపడ్డది : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

10లో..

'నల్లగొండ నియోజకవర్గం ఇంకా నా దత్తతలోనే ఉన్నది. నేను మర్చిపోలే, నా డ్యూటీ అయిపోలే, భూపాల్ రెడ్డి డ్యూటీ కూడా కాలే. కచ్చితంగా ఇప్పుడు మీరు చూస్తున్న దానికంటే ఇంకా ఎన్నో రెట్ల అభివృద్ధి చేస్తాం. మంచి పద్ధతిలో నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. దీన్ని ఇట్లనే కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి ఆగమైతే నష్టపోయేది నల్లగొండనే. మరోసారి ఆశీర్వదిస్తే కష్టపడి పని చేసి మీరు ఊహించనంత అభివృద్ధి చేసి చూపిస్తాం' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి భరోసానిచ్చారు. నల్లగొండలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. నల్లగొండ అభివృద్ధిని ఓర్వలేని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డబ్బు అహంకారంతో ప్రగల్భాలు పలుకుతున్నాడని, కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి ఆగమాగం కావద్దని ప్రజలను కోరారు. ఓడినా, గెలిచినా నిత్యం జనం మధ్యలో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించి, నల్లగొండ అభివృద్ధిని సంపూర్ణం చేసుకోవాలని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

## చిరుమర్తికి బ్రహ్మాండమైన గెలుపునివ్వండి..

# నకిరేకల్ బాధ్యత నాది

### నిత్యం ప్రజల్లో ఉండే మనిషి లింగయ్య

- నియోజకవర్గ అభివృద్ధి మీదనే నిరంతర తపన
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును 100శాతం పూర్తి చేస్తాం
- ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలతో సాగు నీరు
- కాళేశ్వరం జలాలతో రామన్నపేట కరువును తరిమికొడుతాం
- కాయలున్న చెట్టుకే రాళ్ల దెబ్బలంటూ చిరుమర్తికి అభయం
- నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- కాంగ్రెస్ అహంకారపు మాటలను ప్రజలు గమనిస్తున్నరు : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

'నకిరేకల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను బ్రహ్మాండంగా గెలిపించండి. నకిరేకల్‌కు ఏం కావాలో అవన్నీ చేసే బాధ్యత నాదే. లింగయ్య ఏనాడూ తన సొంత పనుల కోసం నా వద్దకు రాడు. ఎప్పుడు వచ్చినా ఏదో ఒక అభివృద్ధి పని ఫైల్ పట్టుకొని కనిపిస్తడు. ఆయన తపనంతా నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే. ఇలాంటి ఎమ్మెల్యే మీకు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ఈ సారి నకిరేకల్‌కు ఏదో ఒక లిఫ్ట్ కావాలని అడుగుతున్నడు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించి పంపండి. లిఫ్ట్ ఏంది ఏది కావాలన్నా అన్ని ఇచ్చే బాధ్యత నాది' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. నకిరేకల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు వంద శాతం పూర్తి చేస్తామని, ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలను కూడా పూర్తి చేసి సాగునీళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం జలాలను లింక్ చేయడం వల్ల రామన్నపేట కరువుకు విముక్తి కల్పిస్తామని తెలిపారు. చిరుమర్తి లింగయ్య నకిరేకల్‌లో ఘనవిజయం సాధించబోతున్నారని, ఈ సభకు హాజరైన జనమే ఇందుకు నిదర్శమని కేసీఆర్ చెప్పారు.

– సూర్యాపేట, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

5లో..

## ప్రజా ఆశీర్వాద సభలు
# గ్రాండ్ సక్సెస్
### గులాబీమయమైన నకిరేకల్, నల్లగొండ

నకిరేకల్, నల్లగొండలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశ్వీరాద సభలు విజయవంతమయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన జనంతో సభ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. సీఎం కేసీఆర్ ప్రసంగానికి జనం జేజేలు పలికారు.

– నల్లగొండ/ కట్టంగూర్, నవంబర్ 20



నకిరేకల్‌లో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్దఎత్తున హాజరైన జనం



నల్లగొండలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి



మిర్యాలగూడలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

# నిస్వార్థ నాయకుడు భాస్కర్‌రావును గెలిపించండి

- తొమ్మిదిన్నరేండ్లలో అన్నదాతలు, రైస్ మిల్లర్లు ఆనందంగా ఉన్నారు
- సాగర్ ఎడమ కాల్వకు 18 సార్లు నీళ్లిచ్చిన బీఆర్ఎస్ సర్కార్
- కొత్త జిల్లాల ఏర్పాటు ఉంటే మొదటగా మిర్యాలగూడకే అవకాశం
- మిర్యాలగూడ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నియోజకవర్గంలో రూ.5,200 కోట్లతో అభివృద్ధి పనులు : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

12లో..



మిర్యాలగూడ రోడ్‌షోలో విజయ సంకేతం చూపుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు

'తొమ్మిదిన్నరేండ్లలో సాగర్ ఎడమ కాల్వ ద్వారా 18 సార్లు తమ ప్రభుత్వం పంటలకు సాగు నీరు ఇచ్చింది. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న జిల్లా నల్లగొండ. రైస్ మిల్లుల కేంద్రంగా దేశానికే అన్నం పెడుతున్న ఘనత మిర్యాలగూడదే. 2014కు ముందు ఇప్పటికి మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందింది. కొత్త జిల్లాల ఏర్పాటు ఉంటే మొదటగా మిర్యాలగూడకే అవకాశం ఉంటుంది. నిస్వార్థ నాయకుడు భాస్కర్‌రాను గెలిపించాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మద్దతుగా సోమవారం మిర్యాలగూడలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన జనంతో పట్టణం గులాబీమయమైంది.

– మిర్యాలగూడ, నవంబర్ 20